AMMA NEWS
డిజిటల్

FLASH EDITION
WWW. AMMADAILY.COM

EVENING 5PM

గురువారం
18 జనవరి 2024



# ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

## కాంగ్రెస్ ఖాతాలో రెండు ఎమ్మెల్సీలు

- ఏకగ్రీవంగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లు
- అధికారిక ప్రకటనే తరువాయి
- ఉదయం అట్టహాసంగా నామినేషన్లు దాఖలు
- తోడుగా తరలివచ్చిన మంత్రులు, సీనియర్ నేతలు
- భారీగా తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
- అసెంబ్లీ పరిసరాల్లో భారీ హంగామా

2 లో

**అమ్మన్యూస్ ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే అధికారికంగా అసెంబ్లీ కార్యదర్శి ప్రకటించాల్సిన అవసరం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య వల్ల వీరిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా ఎవరినీ బరిలోకి దించక పోవడంతో వీరిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అనధికారవర్గాలు పేర్కొంటున్నాయి. వాస్తవానికి ఎమ్మెల్సీ నామినేషన్ల దాఖలుకు గురువారం సాయంత్రం వరకు గడువు ఉంది. సాయంత్రం వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తప్పా ఎవరూ నామినేషన్లను దాఖలు చేయక పోవడంతో దాదాపు ఏకగ్రీవమైనట్లేనని అసెంబ్లీ వర్గాలు పేర్కొంటున్నాయి.

అంతకు ముందు కాంగ్రెస్ అభ్యర్థులుగా ఖరారైన టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎన్ఎస్ యూఐ నేత బల్మూరి వెంకట్ లు గురువారం తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఎమ్మెల్సీలుగా అధిష్టానం ఎవరిని ఎంపిక చేస్తుందన్న సస్పెన్స్ చివరి వరకు కొనసాగింది. చివరకు బుధవారం సాయంత్రం ఇద్దరి పేర్లను కాంగ్రెస్ పార్టీ ఇద్దరి పేర్లను అధికారికంగా ప్రకటించడంతో సస్పెన్స్ కు తెరపడింది. పార్టీ నేతలు, ముఖ్యులు,



# బాబాయ్.. అబ్బాయ్.. లడాయ్!

- ఎన్టీఆర్ ఘాట్ సాక్షిగా కోల్డ్‌వార్
- నందమూరి కుటుంబంలో విభేదాల రచ్చ
- బాలయ్య ఆదేశాలతో జూ.ఎన్టీఆర్ ఫ్లెక్సీల తొలగింపు
- సర్వత్రా హాట్ టాపిక్

2 లో

# దావోస్ టూ లండన్..

- నేటి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ టూర్
- వివిధ అంతర్జాతీయ కంపెనీలతో చర్చించనున్న సీఎం
- దావోస్‌లో తెలంగాణకు వెల్లువెత్తిన పెట్టుబడులు
- ఒక్క రోజే రూ.రూ.37,870 కోట్లతో ఒప్పందాలు

2 లో






అమ్మ NEWS
గురువారం 18.1. 2024
హైదరాబాద్
www.AMMADAILY.COM


# దావోస్ టూ లండన్..

**అమ్మన్యూస్ ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

దావోస్ వేదికగా తెలంగాణకు రూ. వేల కోట్లు రాబట్టిన సీఎం రేవంత్ రెడ్డి గురువారం దావోస్ నుంచి లండన్ వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు లండన్‌లో ఆయన పర్యటించనున్నారు. వివిధ అంతర్జాతీయ కంపెనీలతో చర్చించనున్నారు. ఈ నెల 23న రాష్ట్రానికి తిరిగి రానున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచంలోని పెద్ద కంపెనీలు ముందుకు వస్తున్నాయి. ఈ మేరకు దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పలు కంపెనీలు ఎంవోయూలు చేసుకున్నాయి. బుధవారం ఒక్కరోజే రూ.37,870 కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు ఆసక్తి చూపాయి. జేఎస్‌డబ్ల్యూ, గోడి, వెబ్ వెర్క్స్,అదానీ, గోద్రెజ్, ఆరాజెన్ వంటి పలు దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టనున్నాయి. సీఎంతో సమావేశమైన సంస్థల ప్రతినిధులు ఈ మేరకు ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నారు. అదానీ సంస్థ అత్యధికంగా రూ.12,400 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. విద్యుదుత్పత్తి సంస్థలతో పాటు.. బ్యాటరీ సెల్ తయారీ కర్మాగారాలు, జీవ వైద్య ఔషధ సంస్థలు, డేటా సెంటర్ల స్థాపనకు పలు సంస్థలు అంగీకరించాయి. రూ.9 వేల కోట్లతో జేఎస్‌డబ్ల్యూ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ఏర్పాటు చేయనుండగా.. గోది ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తెలంగాణలో 'గిగా స్కేల్ బ్యాటరీ సెల్' తయారీ కేంద్రం నెలకొల్పనుంది. ఇందుకోసం రూ.8 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం చేసుకుంది. డేటా కేంద్రాల నిర్వహణలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఐరన్ మౌంటేన్ అనుబంధ సంస్థ వెబ్ వెర్క్స్ తెలంగాణలో రూ.5,200 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. తెలంగాణలో ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధి, సేవలను విస్తరించేందుకు 'ఆరాజెన్ లైఫ్ సైన్సెస్' ఆసక్తి కనబర్చింది. రూ.2 వేల కోట్ల కొత్త పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందం చేసుకుంది. గోద్రెజ్ ఇప్పటికే ఖమ్మం జిల్లాలో మొదటి దశలో రూ.270 కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తోంది. నాణ్యమైన పామాయిల్ విత్తనాల ఉత్పత్తికి ఏడాదికి 70 లక్షల మొక్కలు పెంచాలనేది ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. దీంతో దాదాపు పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు కానుంది. సీఎంతో జరిపిన భేటీలో తెలంగాణలో రూ.1,000 కోట్ల కెమికల్ ప్లాంటు ఏర్పాటుకు గోద్రెజ్ తాజాగా అంగీకరించింది. కొత్తగా కుదిరిన ఒప్పందాల ద్వారా రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని సీఎం తెలిపారు. ఈ ప్రాజెక్టులకు సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు.




# ఎమ్మెల్సీలు ఏకగ్రీవం



మంత్రులు తదితరులతో అట్టహాసంగా తరలి వచ్చిన ఎమ్మెల్సీ అభ్యర్థులిద్దరూ గురువారం ఎన్నికల అధికారి ఉపేందర్ కు తమ నామినేషన్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ఎమ్మెల్సీలుగా ఎన్నికైన వారి సన్నిహితులు భారీగా తరలి రావడంతో అసెంబ్లీ పరిసర ప్రాంతాలన్నీ తీవ్ర రద్దీగా మారాయి. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో పాటు పార్టీ సీనియర్ నేతలు హాజరయ్యారు. పార్టీ కోసం అనునిత్యం కష్టపడ్డ వారికే చివరకు పార్టీ గుర్తించిందని, అందుకే మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ లకు పార్టీ ఎమ్మెల్సీలుగా ఖరారు చేసిందని కార్యకర్తలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. పార్టీ కోసం ఎవరు పని చేస్తున్నారు, గడచిన 10 సంవత్సరాలుగా అధికార పార్టీ దాష్టికాలకు బలైంది ఎవరన్న విషయాన్ని పార్టీ గుర్తించిందని శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి. ఇన్నాళ్ళూ బానిస బతుకులు బతికిన తెలంగాణ ప్రజలు ఇప్పుడు దాస్యశృంఖలాల నుంచి విముక్తులయ్యామన్న సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని, రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని మంచి రోజులు రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.

## కష్టే ఫలే - మంత్రి ఉత్తమ్

పని చేసే కార్యకర్త ఎవరైనా పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని, మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ ల కష్టానికి తగిన ఫలితాన్ని అధిష్టానం అందించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నామినేషన్ దాఖలు ప్రక్రియ పూర్తయిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఎవరికి ఎప్పుడు ఏ పదవిని అప్పగించాలన్న అంశంపై కాంగ్రెస్ పార్టీ పూర్తి స్పష్టతతో ఉందన్నారు. 10 సంవత్సరాలుగా రాష్ట్రంలో వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు అష్టకష్టాలు పడ్డారని, అలాంటి కార్యకర్తలందరికీ ఇప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. ఎమ్మెల్సీలుగా ఎవరిని నియమించాలన్న విషయంలో అధిష్టానం కొంత కసరత్తు చేసిందని, ఈ కసరత్తు ప్రక్రియలో కొన్ని పేర్లు ప్రస్తావనకు రావడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం ఎవరికి ప్రాధాన్యమివ్వాలి, రాబోయే కాలంలో ఎవరిని గుర్తించాలన్న విషయంపై పూర్తి స్పష్టత అనంతరం ఇద్దరి పేర్లను ప్రకటించిందన్నారు.

# విచారణకు హాజరైన వివేక్

**అమ్మన్యూస్ ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**



చెన్నూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. విశాక ఇండస్ట్రీస్, ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీస్ లావాదేవీల వ్యవహారంలో ఈడీ విచారణకు హజరయ్యారు. రూ. 8కోట్ల బ్యాంకు లావాదేవీలపై గతంలో తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఎన్నికల సమయంలో విశాక ఇండస్ట్రీస్, ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ మధ్య జరిగిన రూ.100 కోట్ల లావాదేవీల వ్యవహారంలో మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. దీనిపై వివేక్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది. గత ఏడాది నవంబర్‌లో విశాఖ సంస్థల్లో ఈడీ అధికారులు సోదాలు చేశారు. విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ బోగస్ సంస్థ అని గుర్తించి, రూ.కోట్ల విలువైన ఆస్తులకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

# బాబాయ్.. అబ్బాయ్.. లడాయ్!




**అమ్మన్యూస్ ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

ఎన్టీఆర్ ఘాట్ సాక్షిగా నందమూరి కుటుంబంలో మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలను తొలగించడమే ఇందుకు కారణం. బాలకృష్ణ ఆదేశాల మేరకే ఫ్లెక్సీలు తొలగించినట్లు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయన కుమారులు, మనవళ్లు, ఇతర కుటుంబసభ్యులు నివాళులర్పించారు. ముందుగా జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్ శ్రద్ధాంజలి ఘటించారు. తెల్లవారుజామునే అక్కడికి చేరుకుని అంజలి ఘటించారు. ఆ తర్వాత బాలకృష్ణ, రామకృష్ణ తదితరులు ఘాట్ వద్ద నివాళులర్పించారు. అయితే.. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నందమూరి ఫ్యామిలీలో విభేదాలు భగ్గుమన్నాయి. సీనియర్ ఎన్టీఆర్, జూనియర్ ఎన్టీఆర్‌లతో పాటు హరికృష్ణ, కల్యాణ్ రామ్ ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలని జూ.ఎన్టీఆర్ అభిమానులు ఘాట్ వద్ద ఏర్పాటు చేశారు.

అయితే.. జూ. ఎన్టీఆర్ అక్కడి నుంచి వెళ్లిన కాసేపటికే.. నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్ ఘాట్‌కు చేరుకుని నివాళు లర్పించారు. అయితే బాలకృష్ణ కారెక్కి అలా వెళ్లారో లేదో కొంతమంది జూ. ఎన్టీఆర్ ఫ్లెక్సీలను అక్కడి నుంచి తొలగించారు. బాలకృష్ణ, జూ. ఎన్టీఆర్ మధ్య కోల్డ్‌వార్ నడుస్తోందని.. బాలకృష్ణ చెబితేనే ఫ్లెక్సీలు తొలగించారనే ప్రచారం జరుగుతోంది. అందుకు సంబంధించిన 'ఇప్పుడే తీసేయ్' అన్న బాలకృష్ణ మాటలతో ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

దీనిపై ఎన్టీఆర్ అభిమానులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇటీవల స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు అరెస్ట్ అయిన సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ స్పందించలేదు. నందమూరి కుటుంబం మొత్తం చంద్రబాబుకు అండగా నిలిచినా.. జూ.ఎన్టీఆర్ మాత్రం రియాక్ట్ కాలేదు. దీంతో అప్పటి నుంచి చంద్రబాబు, జూనియర్ ఎన్టీఆర్ మధ్య గ్యాప్ పెరిగిందనే టాక్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ వాదనకు బలం చేకూరేలా ఎన్టీఆర్ ఘాట్‌కు బాలకృష్ణ వచ్చి వెళ్లగానే జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు తొలగించడంపై సర్వత్రా చర్చ హాట్ హాట్‌గా జరుగుతోంది.

## అమ్మ న్యూస్ క్యాలెండర్‌ను ప్రారంభించిన

# జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**అమ్మన్యూస్, జనగాం**

అమ్మ న్యూస్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో విడుదల చేసిన అనంతరం అమ్మా న్యూస్ తో మాట్లాడుతూ అమ్మ న్యూస్ ప్రారంభించినప్పటి నుండి నాకు ఆ సంస్థతో అనుబంధం ఉన్నది న్యూస్ ను కవరేజ్ చేయడంలో గాని, విశ్లేషించడంలో కానీ తనకు తానే సాటి, ముందడుగు దిశగా శాటిలైట్ దిశగా వెళు _న్నందుకు అభినందనలు. ఏదైతే కొన్ని విలువలతో అమ్మ న్యూస్ ఛానల్ ప్రారంభిచిరో ఆ దిశగా ఉన్నతి చేరాలని ప్రజల సమస్యలే ప్రతిబింబించాలని న్యూస్ ను వ్యూస్ గా కాకుండా న్యూస్ గా ముందుకెళ్లాలని అమ్మ న్యూస్ ఛానల్ కి మా మద్దతు ఎప్పటికి ఉంటుందని తెలిపారు.

